
సాక్షి
పల్నాడు
సోమవారం । 1 । ఏప్రిల్ । 2024



దుర్గమ్మ సన్నిధిలో సూర్యోపాసన సేవ

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో ఆదివారం సూర్యోపాసన సేవ నిర్వహించారు. లోక సంరక్షణార్థం, సర్వ మానవాళికి సేవ చేస్తారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: సాగర్ నీటిమట్టం ఆదివారం 513.40 అడుగుల వద్ద ఉంది. సాగర్ జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (సోమ)	సహరి (మంగళ)
నరసరావుపేట	6.28	4.48
గుంటూరు	6.26	4.46
బాపట్ల	6.26	4.46

న్యూస్‌రీల్


గోవర్ధనోద్ధరణ అలంకారంలో నారసింహుడు



మంగళగిరి: నగరంలో వేంచేసి ఉన్న లక్ష్మీనృసింహస్వామి ఆస్థాన అలంకారోత్సవాలలో భాగంగా ఆదివారం గోవర్ధనోద్ధరణ అలంకారంలో దర్శనమిచ్చారు. స్వామి వారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవాన్ని ఆలయ ఈఓ ఏ రామకోటిరెడ్డి పర్యవేక్షించగా కైంకర్యపరులుగా మంగళగిరికి చెందిన శనగల రామహనుమాన్, శేషాంజనేయగోపాల్‌లు వ్యవహరించారు. ఆస్థాన కైంకర్యపరులుగా దుగ్గిరాల మండలం పెదపాలెం గ్రామానికి చెందిన వాసిరెడ్డి మల్లేశ్వరరావు(రాజేష్) వ్యవహరించారు.

ప్రభుత్వ చొరవతోనే అబ్రహం రచనలకు జీవం

సినీ నటుడు జీవా




తెనాలిటౌన్: మధురకవి నూతక్కి అబ్రహం రచనలను ప్రభుత్వం చొరవ తీసుకుని వెలుగులోకి తీసుకురావాలని సినీనటుడు జీవా తెలిపారు. ఈస్టర్ పండుగ సందర్భంగా రూరల్ మండలం కొలకలూరులోని సమాధులతోటలో ఆదివారం అబ్రహం సమాధి వద్ద ఆయన నివాళులర్పించారు. జీవా మాట్లాడుతూ అబ్రహం రచనలను ప్రచురించి, నేటి తరానికి తెలియజేయాలన్నారు. మత్కుణం, పాపక్షమ రచనలు ఆయనకు ఎంతో పేరు తెచ్చాయని తెలిపారు. ఆయన వెంట పాపక్షమ నాటక గాయకులు పులి పుష్పరాజు తదితరులు ఉన్నారు.

నేటి నుంచి ప్రతి రోజూ కార్డియాలజీ ఓపీ

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్‌లో సోమవారం నుంచి ప్రతి రోజూ గుండె జబ్బు రోగులకు ఔట్‌పేషెంట్ విభాగంలో ఓపీ వైద్య సేవలు అందిస్తామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ తెలిపారు. గతంలో వారంలో మూడు రోజులు మాత్రమే ఓపీ వైద్యసేవలు అందుబాటులో ఉండేవన్నారు. జీజీహెచ్‌కు వస్తున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజూ కార్డియాలజీ ఓపీ ఉంటుందన్నారు. ఆసుపత్రి ఆవరణలో గతంలో జిల్లా క్షయ వ్యాధి కేంద్రం ఉన్న ప్రదేశంలో కార్డియాలజీ ఓపీ విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఓపీ విభాగంలోనే గుండె జబ్బుకు అవసరమైన ఈసీజీ, 2డి ఎకో, ట్రెడ్‌మిల్ టెస్ట్‌లన్నీ కూడా చేస్తారన్నారు. నరాల జబ్బులతో బాధపడుతున్న వారు సైతం అధిక సంఖ్యలో వస్తున్నందున సోమవారం నుంచి శనివారం వరకు ప్రతి రోజూ ఓపీ వైద్యసేవలు ఉంటాయన్నారు. రోగులు ఇబ్బంది పడకుండా వేసవి దృష్ట్యా దాతల సహకారంతో ఏసీ వాటర్ కూలర్‌ను కూడా ఏర్పాటు చేశామన్నారు.

అభ్యుదయ రైతు శ్రీధర్‌కు ప్రతిష్టాత్మక పురస్కారం

3న హైదరాబాద్‌లో ప్రదానం



తెనాలి: ఫార్మ్ ఆఫ్ రూరల్ సైన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న రైతు అవార్డుల ప్రదానోత్సవంలో తెనాలికి చెందిన అభ్యుదయ రైతు గొట్టుముక్కల శ్రీధర్, ప్రతిష్టాత్మక డాక్టర్ జె.రఘోత్తమరెడ్డి స్మారక అవార్డును స్వీకరించనున్నారు. ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జె.రఘోత్తమరెడ్డి స్మారకోపన్యాసం, ఉత్తమ రైతులకు అవార్డుల ప్రదానోత్సవాన్ని తెలంగాణకు చెందిన ఫార్మ్ ఆఫ్ రూరల్ సైన్స్ ఫౌండేషన్ నిర్వహిస్తోంది. 2024 సంవత్సరానికి సంబంధించి 3న మధ్యాహ్నం 2.30 గంటలకు హైదరాబాద్ బేగంపేటలోని మేరిగోల్డ్ హోటల్‌లో జరగనున్న ప్రత్యేక సభకు నీతి ఆయోగ్ సభ్యుడు ప్రొఫెసర్ రమేష్‌చంద్ ముఖ్యఅతిథిగా హాజరవుతారు. స్మారకోపన్యాసం అనంతరం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురేసి అభ్యుదయ రైతులకు అవార్డులను ప్రదానం చేస్తారు. ఏపీ నుంచి ఎంపికైన ముగ్గురిలో గొట్టుముక్కల శ్రీధర్ ఒకరు. కొల్లూరు మండలం ఈపూరు స్వస్థలం. కొల్లిపర మండలం దావులూరులోని పంటపొలంలో సేంద్రియ విధానంలో దేశవాళీ వరి రకాలను సాగు చేస్తూ రైతులకు అందిస్తున్నారు.

చంద్రబాబు ఫ్లాప్ షో

- ప్రజాగళానికి స్పందన కరువు
- జనం కోసం గంటన్నర వేచి చూసిన బాబు
- జనం రాకపోగా ఉన్నవారూ వెనుదిరిగిన పరిస్థితి
- విషయం తెలుసుకొని సభకు వచ్చిన బాబు
- అప్పటికే నామమాత్రంగా జనం
- బాబు సభ అంచనాలు తల్లకిందులు



బాపట్లలో జనం లేక వెలవెలబోయిన చంద్రబాబు ప్రజాగళం సభ

సాక్షి ప్రతినిధి, బాపట్ల: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ప్రజాగళానికి స్పందన కరువైంది. బాపట్లలో ఆదివారం రాత్రి నిర్వహించిన సభకు జనం రాకపోవటం, వచ్చిన కొద్దిమంది కూడా బాబు వేదిక మీదకు రాక ముందే వెనుదిరగటంతో చంద్రబాబుతోపాటు కార్యక్రమానికి హాజరైన జిల్లా పార్టీ నేతలు తలలు పట్టుకున్నారు. చేసేదేమీలేక చంద్రబాబు ప్రసంగాన్ని కొనసాగించారు. యథాతథంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పైనా, ప్రభుత్వంపైనా విమర్శలు గుప్పించారు. దీంతో సభకు వచ్చిన జనం సంగతి దేవుడెరుగు కూటమి పార్టీల కార్యకర్తల నుంచి కూడా బాబు ప్రసంగానికి స్పందన లేకుండా పోయింది.

జనం లేరని ఆలస్యంగా..

చంద్రబాబు ప్రజాగళం సభను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు అంతకుముందు బాపట్ల టీడీపీ అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ ప్రకటించారు. సభకు 25 వేల మంది వస్తారని పచ్చపార్టీ నేతలు, కార్యకర్తలు ప్రచారం చేశారు. ప్రతిగ్రామం నుంచి జన సమీకరణ చేస్తున్నట్లు చెప్పారు. తీరా చూస్తే ఆదివారం సాయంత్రం ఆరు గంటలు అయినా చంద్రబాబు సభ జరిగే అంబేడ్కర్ సర్కిల్‌కు పట్టుమని మూడువేల మంది కూడా రాలేదు. వాస్తవానికి షెడ్యూల్ ప్రకారం ఆదివారం సాయంత్రం 5:45 గంటలకు చంద్రబాబు బాపట్లలోని బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకొని ఆరు గంటలకు సభలో పాల్గొనాల్సి ఉంది. అయితే ఆయన 6.20 గంటలకు బాపట్ల చేరుకున్నారు. సభకు జనం రాలేదని తెలుసుకొని 7.25 గంటల వరకూ ఇంజినీరింగ్ కళాశాలలో వేచి చూశారు. చంద్రబాబు సకాలంలో సభకు రాకపోవటంతో వచ్చిన జనంలో వెయ్యి మంది వరకూ వెనుతిరిగి వెళ్లిపోయారు. జనం పెరగక పోగా వచ్చినవారూ వెళ్లిపోతున్నారని తెలుసుకొని బాబు రాత్రి 7.29 గంటలకు అంబేడ్కర్ సర్కిల్‌కు చేరుకున్నారు. అయినా బాబు వచ్చినా జనం వెళ్లిపోవడం ఆగలేదు. అప్పటికే సమయాభావం కావటంతో చంద్రబాబు 7.34 గంటలకు ప్రసంగం మొదలు పెట్టి 8.29కి ముగించారు. ఈ లోపు ఉన్నరెండు వేల మందిలో వెయ్యి మంది వెళ్లిపోగా చివరకు వెయ్యిమంది కార్యకర్తలు కూడా మిగల్లేదు. పై పెచ్చు చంద్రబాబు తాము గెలిస్తే ఏమి చేస్తామన్న విషయం పక్కన బెట్టి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు. రొటీన్ విమర్శలకు మొహం మొత్తిన కూటమి పార్టీల కార్యకర్తలు బాబు ప్రసంగానికి స్పందించలేదు. అందరూ బాబు సభ ఫెయిల్ కావడంపైనే చర్చించుకోవటం కనిపించింది.

రాత్రికి బాబు బాపట్లలో మకాం ....

ఆదివారం రాత్రి ప్రజాగళం సభకు బాపట్ల వచ్చిన చంద్రబాబు రాత్రికి బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో బసచేశారు. సోమవారం ఉదయం ఇక్కడి నుంచి వెళ్తారు.

నరేంద్రవర్మకు చివాట్లు..

టీడీపీ అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ జనాన్ని సభకు తరలించటంలో విఫలమయ్యారని కూటమిలోని జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు విమర్శలు గుప్పించారు. చంద్రబాబు తోపాటు ఈ సభకు హాజరైన టీడీపీ జిల్లా అధ్యక్షుడు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు తదితరులు ప్రజాగళానికి జనం రాకపోవడంపై బాపట్ల టీడీపీ నేతలకు చీవాట్లు పెట్టినట్లు సమాచారం. ప్రజాగళం సభకు జనాన్ని తరలించడంలో విఫలం కావడంతో బాపట్ల టీడీపీ అభ్యర్థి వేగేశనను చంద్రబాబు చీవాట్లు పెట్టినట్లు సమాచారం.

కూలి కోసం వచ్చాం..

చంద్రబాబు ప్రజాగళానికి బాపట్ల అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ బాపట్ల సమీపంలోని కొన్ని గ్రామాల నుంచి జన సమీకరణ చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల మహిళలకు కూలి కింద ఒక్కొక్కరికీ రూ.300 చెల్లించారు. తొలుత సభకు వచ్చిన మహిళలు చంద్రబాబు రాక ఆలస్యమవుతుందని తెలుసుకొని బాపట్లకు వచ్చిన మరుక్షణం సొంత గ్రామాలకు వెనుదిరిగారు. తాము చంద్రబాబు మీద ఇష్టంతోనో, పార్టీ మీద అభిమానంతోనో రాలేదని కూలి కోసం వచ్చామని, మస్టర్ వేసుకొని వెళ్తున్నామని పలువురు మహిళలు 'సాక్షి'కి నవ్వుతూ చెప్పారు. తాము చంద్రబాబుకు ఓట్లేసే వారం కామన్నారు. తమ ఓట్లన్నీ రాబోయే ఎన్నికల్లో జగన్‌కే అన్నారు.

ప్రజాగళంలో అపశ్రుతి

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రత్తయ్య

బాపట్లటౌన్: చంద్రబాబు ప్రజాగళానికి హాజరై తిరిగి వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురై ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బాపట్ల పట్టణ శివారు చిల్లర గొల్లపాలెం సమీపంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. అప్పికట్ల గ్రామానికి చెందిన కుంచాల రత్తయ్య(52) ద్విచక్ర వాహనంపై అప్పికట్ల నుంచి బాపట్ల వచ్చారు. ప్రజాగళం నుంచి తిరిగి ఇంటికి వెళ్తుండగా చిల్లర గొల్లపాలెం సమీపంలో ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు పట్టణ ఎస్ఐ రజాక్ కేసు నమోదు చేశారు.

టీడీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలి

- ఇష్టానుసారంగా మాట్లాడితే తీవ్ర పరిణామాలు
- అనిల్‌కుమార్‌యాదవ్‌ని ఏమైనా అంటే జీసీలు చూస్తూ ఊరుకోరు
- జీవీ, లావు, మక్కెనలకు ఎమ్మెల్యే బొల్లా హెచ్చరిక



వినుకొండ(నూజెండ్ల): వైఎస్సార్ సీపీ లోక్‌సభ అభ్యర్థి పి.అనిల్ కుమార్ యాదవ్‌పై టీడీపీ నాయకులు దుష్ప్రచారం చేయించడంపై ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మండిపడ్డారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాజీ ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావు చేసిన ఆరోపణలపై దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీసీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌ని తూలనాడితే ఇక్కడ ఎవరూ చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఎన్నికల్లో సభ్యతను మరిచిపోయి దుష్ప్రచారం, తప్పుడు ఆరోపణలతో లబ్ధి పొందాలని చూస్తున్నారని, వారి దుర్బుద్ధిని ప్రజలు తెలుసుకోవాలని కోరారు. మౌనంగా ఉంటే అది సంస్కారమని, మీలాగా నీచంగా మాట్లాడటం రాక కాదని హెచ్చరించారు. నాపైన గాని, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌పై ఇకపై ఏ ఒక్క మాట జారినా దానికి దీటుగా స్పందిస్తామని హెచ్చరించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, వినుకొండ ప్రాంతాన్ని ఎవరు అభివృద్ధి చేశారో, ఎవరు అభివృద్ధిపై డ్రామాలు ఆడుతున్నారో ప్రజలకు తెలుసన్నారు. రాజకీయాల్లో హోందాగా నడుచుకుంటే మంచిదని, దిగజారుడు రాజకీయాలు చేయడం టీడీపీ నేతలు మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో మార్కెట్ యార్డు చైర్మన్లు బత్తుల చిన్నబ్బాయి, చుండూరి వెంకటేశ్వర్లు, ఎంపీపీ జయశ్రీ వెంకటరామిరెడ్డి, కోపెల దేవరాజ్ పాల్గొన్నారు.

పునరుత్థానుడా.. విజయవీరుడా..



కానుకమాత చర్చి ఆవరణలో సమష్టి దివ్యపూజాబలిని సమర్పిస్తున్న ఫాదర్లు

క్షమా కేతనం ఎగసింది.. మరణపు ముల్లు విరిగిపోయింది.. సమాధి ఓడిపోయింది.. ఈ భూమ్మీద కక్ష, రాక్షస తత్వాలు ఎంత పేట్రేగినా.. అంతిమ విజయం ప్రేమ, కరుణదేనని చాటి చెప్పింది.. శోకానికి అడ్డుకట్ట తథ్యమని.. హద్దుల్లేని ప్రేమకు ఇదే పట్టాభిషేకమని సందేశమిచ్చింది. శిలువలో బలిదానమైన దైవ కుమారుడు ఏసుక్రీస్తు.. పునరుత్థానం చెందిన ఈస్టర్ పర్వదినాన్ని ఆదివారం క్రైస్తవ లోకం భక్తి ప్రపూరిత హృదయాలతో జరుపుకుంది. సమాధిని గెలిచి లేచిన క్రీస్తు శక్తిని తలపోసుకుంటూ ఆయన దివ్యనామాన్ని స్మరించింది.

-రెంటచింతల



ప్రత్యేక ప్రార్థనలకు హాజరైన క్రైస్తవ విశ్వాసులు

సమస్యాత్మక కేంద్రాలపై గురి

నిరంతరం పోలీస్ నిఘా

- జిల్లాలో మొత్తం పోలింగ్ కేంద్రాలు 1,926
- సమస్యాత్మక కేంద్రాలు 445
- క్షేత్రస్థాయిలో సమావేశాలు.. బైండోవర్లు



లక్కరాజుగార్లపాడులోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రం

సత్తెనపల్లి: సార్వత్రిక ఎన్నికల సందడి వచ్చేసింది. ఎన్నికల నిర్వహణకు కమిషన్ కసరత్తు పూర్తి చేసింది. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణకు అన్ని చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలను జల్లెడ పట్టింది. ప్రధానంగా గుర్తుకొచ్చేది సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలే. పోలింగ్ ముగిసేంత వరకు పోలీసులు, అధికారుల దృష్టి అంతా వాటిపైనే ఉంటుంది. ఒక కేంద్రంలో 90 శాతం కంటే ఎక్కువ పోలింగ్ నమోదు కావడం, ఒక అభ్యర్థికి 75 శాతం ఓట్లు రావడం, ఒకే ఆవరణలో నాలుగు అంతకంటే ఎక్కువ కేంద్రాలు ఉంటే వాటిని సమస్యాత్మకమైనవిగా పరిగణిస్తారు. ఇదే క్రమంలో ఘర్షణలు, నేర సంబంధ అంశాలు చోటు చేసుకున్న ప్రదేశాల్లోని కేంద్రాలను కూడా సమస్యాత్మకమైనవిగా భావిస్తారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని ఏడు నియోజక వర్గాల్లో 1,926 పోలింగ్ కేంద్రాలు ఉండగా వీటిలో గత ఎన్నికల ప్రకారం 445 సమస్యాత్మకమైనవిగా అధికార యంత్రాంగం గుర్తించింది. వాటికి సంబంధించిన పూర్తి వివరాలను సైతం ఎన్నికల అధికారులు సేకరించారు. ఏ ఏ కేంద్రంలో ఎలాంటి సమస్య ఉందో కూడా గుర్తించారు.

గత చరిత్ర ఆధారంగా...

గత ఎన్నికల సమయంలో చోటు చేసుకున్న వివాదాలు, ఘర్షణలు, పోలీస్ స్టేషన్లలో నమోదైన నేరచరిత్ర, తదితర అంశాలను పోలీస్ ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నారు. సమస్యాత్మక గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ముందస్తు సమాచారం ఇచ్చి అందరూ అందుబాటులో ఉండే సాయంత్రం వేళల్లో స్థానికులతో మాట్లాడుతున్నారు. ఘర్షణలు తలెత్తే అవకాశాలు ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై అవగాహన కల్పించడంతో పాటు ఉల్లంఘనలు, వివాదాలు జోలికి వెళితే తర్వాత పరిణామాలు ఎలా ఉంటాయన్నది తెలియజేస్తున్నారు. ఇదే సమయంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

బైండోవర్లు..

ఎన్నికల నేపథ్యంలో తరచూ వినిపిస్తున్న మాట బైండోవర్(బాండ్ ఫర్ గుడ్ బిహేవియర్). ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ ప్రక్రియ జరిగేలా పోలీసులు గతంలో చోటు చేసుకున్న ఎన్నికల వివాదాలు, ఘర్షణల ఆధారంగా బైండోవర్లు చేస్తున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని పోలీసులు భావిస్తే ఈ అస్త్రం వినియోగిస్తారు. వివాదాస్పద రాజకీయ నాయకులు, రౌడీ షీటర్లు, అనుమానితులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని పోలీసులు ముందస్తుగా గుర్తించి వారిని తహసీల్దార్, ఆర్డీఓల ఎదుట హాజరు పరుస్తున్నారు.

జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు..

నియోజకవర్గం	పోలింగ్ కేంద్రాలు	సమస్యాతక కేంద్రాలు
పెదకూరపాడు	266	52
చిలకలూరిపేట	239	25
నరసరావుపేట	245	40
సత్తెనపల్లి	274	15
వినుకొండ	299	32
గురజాల	304	145
మాచర్ల	299	136
మొత్తం	1,926	445

పటిష్ట భద్రత దిశగా అడుగులు...

జిల్లాలోని సమస్యాత్మక నియోజకవర్గాల్లో పటిష్ట భద్రతకు ఎక్కువ మంది పోలీస్ బలగాలను కేటాయించేలా చర్యలు చేపడుతున్నారు. వెబ్ కాస్టింగ్‌కు చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి సమస్యాత్మక కేంద్రంలో సూక్ష్మ పరిశీలకుడిని నియమించనున్నారు. ఏదైనా ఘటన చోటుచేసుకుంటే తక్షణ చర్యలు చేపట్టే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.



కొమెరపూడిలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు(ఫైల్)

గుంటూరులో ఆస్తి పన్ను రూ.95 కోట్లు వసూలు

నెహ్రూనగర్: గుంటూరు నగరపాలక సంస్థ పన్ను వసూలులో రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచిందని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మార్చి 31 నాటికి రూ.95 కోట్ల వసూలు చేసినట్లు చెప్పారు. ఆస్తి పన్నుపై వడ్డీ పన్ను వసూళ్లలో రాష్ట్ర స్థాయిలో విశాఖపట్నం, విజయవాడ తర్వాత 3వ స్థానంలోసంస్థ నిలిచిందన్నారు. సుమారు రూ.20 కోట్ల అన్ కలెక్టబుల్ డిమాండ్‌తో కలిపి మొత్తంగా ఉన్న రూ.143.46 కోట్ల లక్ష్యంగా పెట్టుకుని వసూలు చేసినట్లు వివరించారు.

ఈత సరదాతో మృత్యుఒడికి..

- నీటి తొట్టిలో పడి ఇద్దరు విద్యార్థుల దుర్మరణం
- న్యాయం చేయాలంటూ బంధువుల ఆందోళన



ప్రమాదానికి కారణమైన నీటి తొట్టె

మాచర్ల రూరల్: అమ్మ కలల సౌధం కూలిపోయింది. పిల్లల ఉన్నత చదువులు అందించాలని తలచిన తల్లికి రాత మరోలా చేసింది. ఉన్నత ఉద్యోగాలతో మురిసిపోవాల్సిన బిడ్డలు జీవచ్ఛవంలా పడిఉండడంతో దుఃఖ సాగరంలో మునిగిపోయింది. ఊరు.. ఊరంతా కన్నీటి సంద్రమైంది. చదువుల ఒడిలో సేదతీరాల్సిన ఇద్దరు బిడ్డలను నీటితొట్టె రూపంలో మృతువు కబళించింది. తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. ఈ ఘటనలో రేగులవరం విషాదంలో మునిగిపోయింది.

వివరాలు... మాచర్ల మండలం రేగులవరం తండాకి చెందిన రమావత్ తరుణ్ నాయక్(17), వాంకడావత్ హనుమంతు నాయక్(14) పట్టణ శివారులోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నారు. ఆదివారం సెలవు కావటంతో మధ్యాహ్న భోజనం అనంతరం కొందరు విద్యార్థులు టీవీ చూస్తుండగా తరుణ్‌నాయక్, హనుమంతునాయక్ తమ స్నేహితులతో కలిసి పాఠశాల వెనుక భాగంలోని పొలంలో నిర్మించిన పది అడుగుల లోతు ఉన్న తొట్టిలో స్నానం చేసేందుకు దిగారు. ఇద్దరు నీటిలో స్నానం చేస్తుండగా హనుమంతునాయక్ నీటి అడుగుకు వెళ్లిపోయాడు.

అతడిని బయటకు తీసుకొచ్చే ప్రయత్నంలో తరుణ్‌నాయక్ కూడా నీటి అడుగుకు వెళ్లిపోగా ఊపిరి ఆడక అక్కడికక్కడే చనిపోయారు. వీరితో పాటు వచ్చిన స్నేహితులు అదే ప్రాంతంలో రోడ్డు పనులు చేసుకునే వారికి ఘటనను వివరించారు. వారు వెళ్లి ఇద్దరిని బయటికి తీసే లోపే మృత్యువాత పడ్డారు. తరుణ్‌నాయక్ తల్లిదండ్రులు రవినాయక్, చిన్నిబాయి వ్యవసాయ పనులు చేసుకుంటూ ప్రైవేట్ స్కూల్‌లో చదివిస్తున్నారు. ఒక్కడే కుమారుడు. హనుమంతునాయక్ తల్లిదండ్రులు బాబ్లునాయక్, దేవిబాయి వీరు కూడా కూలీ పనులు చేసుకుంటున్నారు. వీరికి కుమార్తె ఉంది విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, వారి బంధువులు పెద్ద ఎత్తున ఘటనా స్థలానికి చేరుకొని బోరున విలపించారు. పాఠశాల యాజమాన్యం సరైన రక్షణ చర్యలు చేపట్టకపోవటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పాఠశాలలోని ఫర్నీచర్‌ను ధ్వంసం చేసే ప్రయత్నం చేశారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ధర్నాకు దిగారు. పట్టణ సీఐ శరత్‌కుమార్ ఇరువర్గాలతో చర్చించి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వటంతో ధర్నా విరమించారు. ఈ మేరకు రూరల్ ఎస్ఐ కె.రాజశేఖర్ కేసు నమోదు చేశారు.



తరుణ్, హనుమంతు మృతదేహాలు

క్లుప్తంగా

'గేట్' ర్యాంకర్‌కు 'మానవత' సత్కారం



తెనాలి: ఎంటెక్‌లో ప్రవేశం కోసం నిర్వహించే గేట్ పరీక్షల్లో అఖిల భారత స్థాయిలో 10వ ర్యాంక్ సాధించిన కఠెవరం విద్యార్థి యర్రు లక్ష్మీ సాయికృష్ణను తెనాలి స్వచ్ఛంద సేవా సంస్థ మానవత ఆధ్వర్యంలో ఆదివారం సత్కరించారు. కఠెవరంలోని విద్యార్థి నివాసానికి సంస్థ తెనాలి చైర్మన్ డాక్టర్ కొలసాని రామ్‌చంద్ సాయికృష్ణను సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. అతడి విజయం తెనాలికి గర్వకారణమన్నారు. మానవత ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ కల్యాణి రవీంద్రనాథ్ మాట్లాడుతూ సాయికృష్ణ విజయం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. వీఎల్ఎస్ఐ టెక్నాలజీ అనుభవంతో స్వయంగా ఒక సంస్థను నెలకొల్పి ఉపాధి అవకాశాలు కల్పించాలనేది తన భావనగా సాయికృష్ణ వెల్లడించారు. మానవత బాధ్యులు డీవీ సోమయ్యశాస్త్రి, ఓంకార్ ప్రసాద్, ఎస్‌వీ శర్మ, వేదాంతం ఫణీంద్ర, పి.శ్రీనివాస్, ఎ.కృష్ణకుమార్, పి.వెంకట్, ఎ.రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

రైలు ఢీకొని మహిళ మృతి



తెనాలిరూరల్: తెనాలి - రేపల్లె మార్గంలో వైకుంఠపురం రైల్వే వంతెనపై శనివారం రాత్రి ఓ మహిళను రైలు ఢీ కొట్టింది. సదరు మహిళ వంతెనపై నుంచి వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో ఒక్కసారిగా పైనుంచి పిల్లర్‌పై పడి, అక్కడి నుంచి రోడ్డు మీద పడిన మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి వయసు సుమారు 40 ఏళ్లు ఉంటాయని భావిస్తున్నారు. సమాచారం అందుకున్న జీఆర్పీ పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని తెనాలి జిల్లా వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వైఎస్సార్ సీపీలో చేరిక

పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి నూరి ఫాతిమా

పట్నంబజారు: రాష్ట్రంలో ప్రజలకు అందిన సంక్షేమం, జరిగిన అభివృద్ధి చూసి ప్రతి ఒక్కరూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని ఆ పార్టీ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి షేక్ నూరి ఫాతిమా పేర్కొన్నారు. నియోజకవర్గంలోని 57వ డివిజన్ కార్పొరేటర్ పఠాన్ రిహానా ఆధ్వర్యంలో టీడీపీ, జనసేనకు చెందిన 60 కుటుంబాలు ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరాయి. ఈ సందర్భంగా నూరి ఫాతిమా మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చూసిన ప్రతి ఒక్కరూ వైఎస్సార్ సీపీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. ఖచ్చితంగా రానున్న ఎన్నికల్లో సీఎం జగనన్న జయకేతం ఎగురవేస్తారని ధీమా వ్యక్తం చేశారు. తమ ఇంటి బిడ్డగా ఎన్నికల్లో నిలబడుతున్న తనని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

బయట పడిన చంద్రబాబు అక్కసు

- ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి
- వలంటీర్ల వ్యవస్థను అస్తవ్యస్తం చేసే ప్రయత్నం



పార్టీలో చేరిన వారిలో ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: చంద్రబాబు అక్కసు మరోసారి బయట పడిందని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలో ఆదివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు తన జీవితంలో చేయలేని అభివృద్ధి పనులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చేస్తుంటే కుళ్లు, అక్కసుతో నేడు తన బంధువు నిమ్మగడ్డ రమేష్‌తో పింఛన్ల పంపిణీని అడ్డుకున్నట్లు ధ్వజమెత్తారు. ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లి వలంటీర్లు, సచివాలయ వ్యవస్థలను అస్తవ్యస్తం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

యరపతినేని హామీ హాస్యాస్పదం

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జలజీవన్ మిషన్ ద్వారా గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఇస్తుంటే.. నేడు యరపతినేని శ్రీనివాసరావు ఇంటింటికీ నీరు ఇస్తాననడం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి విమర్శించారు. తాము చేసిన పనికే నువ్వు మళ్లీ నిధులు మంజూరు చేయిస్తావా..అది సాధ్యమైనా ? అందుకే నిన్ను మతి లేని శ్రీనివాసరావు అని ప్రజలు అంటున్నారని ఎద్దేవా చేశారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, పట్టణ యూత్ కన్వీనర్ మందా సుధీర్, వైఎస్సార్ సీపీ నాయకులు భవనాశి యల్లారావు, జోగిపర్తి ముక్కంటేశ్వరరావు, గొట్టిముక్కల పవన్‌రెడ్డి, చికెన్ బాషా, దాదినబోయిన ఏడుకొండలు, కోడూరి ప్రసాద్, పట్టణ బీసీ సెల్ కన్వీనర్ కందులూరి శివయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి 50 కుటుంబాలు చేరిక

పిడుగురాళ్ల రూరల్: జగనన్న సంక్షేమంతో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరిందని, అందుకే ప్రతి ఒక్కరూ వైఎస్సార్ సీపీ వైపు చూస్తున్నారని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోనే జానపాడు గ్రామంలో జనసేన, టీడీపీకి చెందిన చెందిన 50 కుటుంబాలు ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరాయి. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు పరిపాలన సాగించిందని తెలిపారు. ప్రతి కుటుంబానికీ లబ్ధి చేకూరింది కాబట్టే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని చెప్పారు. రాష్ట్ర జనరల్ సెక్రటరీ కొత్తారి నరసింహారావు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారిలో బలుసుపాటి వెంకటేష్, రామారావు, కోటేశ్వరరావు, శ్రీను, అన్నమయ్య, పుల్లయ్య, బ్రహ్మయ్య, నాగరాజు, వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, ఆంజనేయులు, లింగయ్య, ఆకుల శ్రీను, పూర్ణయ్య, రాంశెట్టి భూలక్ష్మి ఉన్నారు.

రైళ్లలో చోరీలకు పాల్పడే వ్యక్తి అరెస్ట్

రూ.1.30 లక్షల విలువైన సొత్తు స్వాధీనం



చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన జీఆర్పీ ఎస్ఐ వెంకటాద్రి, సిబ్బంది

లక్ష్మీపురం: రైళ్లలో ప్రయాణికులు నిద్రించిన సమయంలో సెల్‌ఫోన్‌లు, ల్యాప్‌ట్యాప్, ద్విచక్ర వాహనాలు చోరీ చేసే వ్యక్తిని గుంటూరు రైల్వేస్టేషన్ 1వ నంబరు ప్లాట్‌ఫాంపై జీఆర్పీ పోలీసులు అరెస్ట్ ఆదివారం చేశారు. రైల్వే జీఆర్పీ సీఐ గంగా వెంకటేశ్వర్లు వివరాల మేరకు.. రైల్వే ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ఆదేశాల మేరకు గుంటూరు డివిజన్ రైల్వే డీఎస్పీ నాగేశ్వరరావు పర్యవేక్షణలో గుంటూరు జీఆర్పీ సీఐ గంగా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జీఆర్పీ ఎస్సై జి.వెంకటాద్రి, పి.రమేష్ సిబ్బందితో కలిసి రైల్వే స్టేషన్‌ల 1వ నంబర్ ప్లాట్‌ఫాంపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు చేస్తున్న సమయంలో ప్లాట్‌ఫాంపై ఒక యువకుడు అనుమానస్పదంగా కనిపించాడు. అతని వద్ద ఉన్న బ్యాగ్‌ను పరిశీలించగా సెల్ ఫోన్‌లు దొరికాయి. దీంతో ఆ యువకుడిని జీఆర్పీ స్టేషన్‌కు తరలించి, విచారించారు. ఆ యువకుడు పల్నాడు జిల్లా మాచర్ల మండలం, తాళ్లపల్లి గ్రామానికి చెందిన దేరంగుల రాజు అనే వ్యక్తిగా గుర్తించారు. రైళ్లలో ప్రయాణికులు నిద్రించే సమయంలో సెల్‌ఫోన్‌లు, బ్యాగులు, విలువైన వస్తువులను చోరీ చేస్తుంటాడని విచారణలో తెలుసుకున్నారు. అతని వద్ద ఉన్న ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్‌లు ఇలా సుమారు రూ.1.30 లక్షల విలువ చేసే వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు. తనిఖీల్లో సహకరించిన కానిస్టేబుల్ వలి, సుభాని, నాగరాజు, శ్రీనివాస్, ఎస్సై వెంకటాద్రిని అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ఇద్దరికి గాయాలు

గురజాల : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల ప్రకారం ....కారంపూడి మండలంలోని మిరియాలకు చెందిన గారపాటి పోతురాజు కొద్ది రోజులుగా గురజాలలో అక్క వద్ద ఉంటున్నాడు. ఈస్టర్ పండుగను పురస్కరించుకుని గురజాల నుంచి దాచేపల్లికి స్నేహితులైన డొక్కా ప్రణీత్ బాబు, లింగాల కిశోర్‌లతో కలసి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. మార్గం మధ్యలో అంబాపురం శివారులో గల పాత పాటేశ్వరి కోల్డ్ స్టోరేజ్ సమీపంలో నిలబడి ఉన్న గుర్తు తెలియని వాహనాన్ని వేగంగా వెళ్లి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో గారపాటి పోతురాజు (18) తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. డొక్కా ప్రణీత్ బాబు తలకు బలమైన గాయం కాగా, లింగాల కిశోర్ చేతికి గాయమైంది. బాధితులను తొలుత 108 వాహనంలో గురజాల సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు. అక్కడ నుంచి నరసరావుపేటకు తరలించారు.

జగనన్న సంక్షేమ పథకాలే ప్రచార అస్త్రాలు

- పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ
- కారంచేడు మండల నాయకులతో ఆత్మీయ సమావేశం

కారంచేడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలనే ప్రచార అస్త్రాలుగా చేసుకొని వైఎస్సార్ సీపీ అభ్యర్థులు ఎన్నికల బరిలోకి దిగాల్సి ఉందని వైఎస్సార్ సీపీ పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ అన్నారు. ఆదివారం ఆయన కారంచేడు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన నాయకులతో చీరాలలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఆత్మీయ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఐదు సంవత్సరాల కాలంలో జగనన్న పేద ప్రజలు, అవ్వా, తాతలకు అందించిన అనేక రకాల సంక్షేమ పథకాలు, గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయన్నారు. జగనన్న అందించిన సుపరిపాలనను చూసిన ప్రజలు మళ్లీ ఆయనను ముఖ్యమంత్రిని చేసుకోవాలనే సంకల్పంతో ఉన్నారన్నారు. గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు అందరూ కలసి సమష్టిగా పనిచేసి మళ్లీ రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ జెండాను పర్చూరులో ఎగురవేయడమే లక్ష్యంగా పని చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, పర్చూరు ఏఎంసీ మాజీ చైర్మన్ జువ్వా శివరామప్రసాద్, ఉప్పలపాటి అనీల్, మాజీ వైస్ ఎంపీపీ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు కొడాలి ధర్మానంధరావు, గోగినేని బుల్లెబ్బాయి, దేవిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, భవనం వెంకటేశ్వరరెడ్డి, గోగినేని సతీష్‌కుమార్, భవనం శ్రీరామరెడ్డి, కొణిదెల రాజకుమారి, చిన్న, మాదాసు కుమారి, తోటకూర శ్రీనివాసరావు, బోడావుల హరిబాబు, సుబ్రమణ్యం, సీహెచ్ సుబ్బయ్య, టీ చింపిరమ్మ, నూర్‌బాషా, మీరయ్య, గుదిబండి నాగిరెడ్డి, ఎం నాగేశ్వరరావు, కుంభా సుజాత, నాయకులు పాల్గొన్నారు.

వలంటీర్ల వ్యవస్థపై బురద జల్లడం దుర్మార్గం

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకరరావు

క్రోసూరు: వలంటీర్ల వ్యవస్థపై టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు బురద జల్లడం దుర్మార్గమని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఖండించారు. ఇతరులపై బురదజల్లడం, నిజాల్ని వక్రీకరించడం, నీచ రాజకీయాలు మినహా మంచి చేయడం లేని దుర్మార్గమైన ఆలోచన కలిగిన వాడు చంద్రబాబని విమర్శించారు. వలంటీర్ల వ్యవస్థపై ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేసి వారిని పని చేయకుండా ఆపడం ఎంత దుర్మార్గమో ప్రజలు ఆలోచించాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. ఆదివారం క్రోసూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు అందజేసేందుకు వీలుగా , ప్రజలకు సేవలు చేసేందుకు గౌరవ వేతనం రూ.5వేలు చెల్లిస్తూ వలంటీర్ల వ్యవస్థను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కరోనా కాలంలో ఎంతగా సేవలు చేశారో అందరికీ తెలుసని పేర్కొన్నారు. ఒకటో తేదీన పింఛన్లు అందించడం నిలిపివేస్తే వృద్ధులు ఎన్ని ఇబ్బందులు పడతారో ఆలోచించాలన్నారు. చంద్రబాబు ఇప్పటికైనా వలంటీర్ల వ్యవస్థను పునరుద్ధరించేందుకు పునరాలోచించాలని, లేకుంటే ప్రజలు గతంలో ఇచ్చిన 23 స్థానాలు కూడా రాకుండా బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చిలకా పెద్దబాబు, సయ్యద్ అబ్దుల్ రహీం పాల్గొన్నారు.

వలంటీర్లపై కక్ష... అవ్వాతాతలకు శిక్ష

- చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి
- చంద్రబాబు కుటిల బుద్ధితోనే పెన్షన్ల పంపిణీకి ఆటంకం



కావటి మనోహర్ నాయుడు

చిలకలూరిపేట: వలంటీర్లపై కక్షతో అవ్వాతాతలకు పెన్షన్లు అందకుండా శిక్ష పడేలా చంద్రబాబు నాయుడు కుట్రలకు తెరతీశారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు ధ్వజమెత్తారు. పురపాలక సంఘంలో విలీన గ్రామం గణపవరంలో ఆదివారం పర్యటించిన ఆయన మాట్లాడుతూ వలంటీర్లు విధులు నిర్వహించకుండా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయించిన చంద్రబాబుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సందర్భం వచ్చినప్పుడల్లా చంద్రబాబు అండ్ కో వలంటీర్లపై దుర్మార్గమైన భాషలో విమర్శలు చేసే వారని గుర్తు చేశారు. నిమ్మగడ్డ రమేష్‌కుమార్‌ను అడ్డుపెట్టుకొని పేదలకు అందించే పింఛన్లు నిలుపుదల చేయడం దారుణమని ఖండించారు. చంద్రబాబు డైరెక్షన్‌లోనే ఇదంతా జరిగిందని ఆరోపించారు. ఈ నిర్ణయం వల్ల పింఛన్ తీసుకొనే అవ్వాతాతలు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి నైతిక బాధ్యత చంద్రబాబు, ఆయన తోక పార్టీలు వహించాల్సి ఉంటుందని చెప్పారు. చంద్రబాబు వస్తే వలంటీర్ వ్యవస్థను రద్దు చేస్తాడనేందుకు ఇంతకన్నా నిదర్శనం అవసరం లేదన్నారు. పింఛన్ల పంపిణీ అంశంపై ఎన్నికల కమిషన్ పునరాలోచన చేయాలని కావటి కోరారు.

డంపింగ్ యార్డులో కాలిపోయిన మహిళ మృతదేహం

- తెనాలి మండలం సంగం జాగర్లమూడిలో ఘటన
- దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు



మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ రమేష్, సీఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది

తెనాలిరూరల్: కాలిపోయిన మహిళ మృతదేహం తెనాలిలో కలకలం రేపింది. తెనాలి - గుంటూరు ప్రధాన రహదారి మార్గంలో సంగంజాగర్లమూడి వద్ద ఆదివారం ఉదయం ఓ గుర్తుతెలియని యువతి మృతదేహం వెలుగు చూసింది. శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానానికి వెళ్లే మార్గంలో పంచాయతీ డంపింగ్ యార్డ్ వద్ద పూర్తిగా కాలిపోయిన స్థితిలో సుమారు 20 నుంచి 30 ఏళ్ల మధ్య వయస్సు గల మహిళ మృతదేహం పడి ఉండటం గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది ఉదయం గుర్తించారు. వెంటనే తెనాలి రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. డీఎస్పీ ఎం. రమేష్, రూరల్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ పి.కోటేశ్వరావు ఘటనా స్థలానికి చేరుకుని, దర్యాప్తు చేపట్టారు. స్థానికుల సహా పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. మధ్యాహ్నం ఘటనా స్థలానికి చేరుకున్న క్లూస్ టీం సిబ్బంది, డాగ్ స్క్వాడ్ ఆధారాలు సేకరించే ప్రయత్నం చేసినా.. సరైన ఆధారాలు లభించలేదు. కనీసం మృతురాలు ఎవరు, ఏ ప్రాంతానికి చెందిన మహిళ అన్న వివరాలూ తెలియలేదు. మృతదేహం కుడి చేతికి 10 గాజులు, ఎడమ చేతికి పింక్ కలర్ వాచ్, మెడలో తాడుకు వెంకటేశ్వర స్వామి, ఆంజనేయస్వామి బొమ్మలు కలిగిన లాకెట్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మృతురాలు ఎరుపు రంగు పంజాబీ వస్త్రాలు ఉన్నట్లు భావిస్తున్నారు. ఎత్తు మాత్రం కేవలం 4.5 అడుగులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అయితే వేరే ప్రదేశంలో హత్య చేసి, ఇక్కడకు తీసుకు వచ్చి దహనం చేశారా? లేక ఘటన స్థలంలోనే హతమార్చి తగలబెట్టారా? అన్న కోణాల్లో పోలీసులు విచారణ చేస్తున్నారు. దీనిపై రూరల్ సీఐ వెంకటేశ్వర్లు స్పందిస్తూ.. మహిళ మృతికి గల కారణాలను తెలుసుకునేందుకు గ్రామంలోని పలువురిని విచారిస్తున్నట్లు చెప్పారు. మహిళ దహనంపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మసిలే నీటిని పోసి భర్తపై భార్య హత్యాయత్నం




చికిత్స పొందుతున్న ప్రభుదాసు

వినుకొండ టౌన్: నిద్రిస్తున్న భర్తపై మసిలే నీటిని పోసి భార్య హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన పట్టణంలోని హనుమాన్ నగర్ 13వ లైనులో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం గ్రామానికి చెందిన నాయిని ప్రభుదాసు, అనూషాలు గత కొన్ని రోజుల నుంచి పట్టణంలోని హనుమాన్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. అయితే, కుటుంబ కలహాలతో ఇద్దరు వేర్వేరుగా ఉంటున్నారు. పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ చేసి అనూష తల్లిదండ్రులు కాపురానికి పంపారు. ప్రభుదాసు నెలవారి వాయిదాల పద్ధతిలో వినుకొండ పట్టణంలో వ్యాపారం చేసుకుంటూ, ఇటీవల భార్యను తీసుకొచ్చాడు. ఈ క్రమంలో లుంగీ కట్టుకొని నిద్రిస్తున్న ప్రభుదాసుపై మసిలే నీటిని పోయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రభుదాసు ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, అనూషను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసుల తెలిపారు.

శెనగకోత యంత్రంలో పడి యువకుడి మృతి

- పుట్టిన రోజు నాడే మృత్యువు ఒడిలోకి
- వల్లూరులో విషాద ఘటన



లక్ష్మీ నర్సింహనాయుడు (ఫైల్)

వల్లూరు(కాకుమాను): ప్రమాదవశాత్తూ శెనగకోత యంత్రంలో పడి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని వల్లూరులో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ రవీంద్ర అందించిన వివరాల మేరకు వట్టిచెరుకూరు మండలం కారంపూడిపాడు గ్రామానికి చెందిన తోటకూర సుబ్బారావు తన కుమారుడు తోటకూర లక్ష్మీ నర్సింహనాయుడు(20)తో కలిసి ఆదివారం ఉదయం వల్లూరు గ్రామంలోని వారి పొలంలో శెనగ పంటను కోసేందుకు యంత్రంతో వెళ్లారు. ఉదయం నుంచి తోటి కూలీలతో ఎంతో సరదాగా పని చేసిన యువకుడు కొన్ని గంటల వ్యవధిలోనే కానరాని లోకాలకు వెళ్లడంతో తోటి కూలీలు శోక సంద్రంలో మునిగిపోయారు.

పుట్టిన రోజునాడే విషాదం

మృతుడు నర్సింహనాయుడు ఆదివారం పుట్టినరోజు కావడంతో ఆదివారం ఉదయం తోటి కూలీలకు పొలంలో స్వీట్లు పంపిణీ చేశాడు. అంతా ఆనందంగా ఉన్న గంట వ్యవధిలోనే కోత యంత్రం రూపంలో మృత్యువు ఆ యువకుడిని కబళించింది. ఉదయం నుంచి తోటి కూలీలతో సరదాగా పని చేస్తూ గడిపిన యువకుడు కోత మిషన్‌లో శెనగ పంటను వేసే క్రమంలో ప్రమాద వశాత్తు యంత్రంలో పడి మృతి చెందాడు. మృతుని తండ్రి సుబ్బారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని బాపట్ల ప్రజా వైద్యశాలకు తరలించినట్లు ఎస్ఐ రవింద్ర తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥శ్రీవెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్, 2/11 బ్రాడీపేట, Gnt ✆ 8008145899

REAL ESTATE

గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ, & జనచైతన్య ప్లాట్స్ & పొలములు & UDA అప్రూవ్డ్ ప్లాట్స్ అ/కొ, సం॥ 9848986831, మీ మన్నెం లతీష్ గౌడ్

SERVICES

BUSINESS OFFER

కంపెనీ అన్ని రకాల బిజినెస్ ల్యాప్ ప్రాజెక్ట్‌ను అందిస్తుంది.వ్యక్తిగత,విద్య,టేకోవర్ అగ్రికల్చర్ ఏజెంట్‌కావలెను.DMA Welcome, Salary + కమీషన్ ఆఫీసు, ఖర్చులు, ✆ 9773917835

GOLD FINANCE

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

WANTED

గాయత్రి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో పని చేయుటకు GNM నర్సులు, MLT ల్యాబ్ టెక్నీషియన్స్, రిసెప్షనిస్టులు, PROలు కావలెను. సంప్ర॥ ఒక్ క్లబ్ రోడ్, గుంటూరు, 8008999100

గుంటూరు కొత్తపేటలోని ప్రముఖ మెడికల్ షాపు నందు పనిచేయుటకు లేడీ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. మొబైల్ నెం: 8515123529

Female telecallers in educational service full & fart time house wife also qualification degree/ B.Tech, salary 9000 to 12000. contact: 8801416385, 7075212233

ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు హెల్పర్లు, వార్డెన్లు, టీచర్లుగా పనిచేయడానికి 35 సం॥లోపు స్త్రీలు కావలెను. ఉచిత వసతి మరియు భోజన సౌకర్యం కలదు. సంప్ర॥ 9390403143

Wanted Free Lanching Marketing Executives to work with a reputed rehabilitation institute part time, Location: Guntur, Bapatla, Palnadu, Prakasam, Salary : upto 15k-30k Good opportunity for students

10th- ఇంటర్, డిగ్రీ, B.Tech చదివి ఖాళీగా ఉంటున్నవారికి ఆఫీసులు, షోరూమ్‌లు, షాపింగ్ మాల్స్, Ltd కంపెనీల్లో మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్ కలవు. ఒక్సీ ఆఫీసర్స్, 9963255441

శ్రీ బాలాజీ హాస్పిటల్, గుంటూరు నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్, బిఫార్మసీ చదివిన ఫార్మసిస్ట్, B.Sc GNM చదివిన నర్సింగ్ స్టాఫ్ కావలెను. ఆకామిడేషను, మంచి జీతం. 8328594637

గుంటూరు సిటిలోని చంద్రమౌళినగర్ & గోరంట్లలో 12గం॥ డ్యూటి చేయుటకు సెక్యూరిటి గార్డులు వెంటనే కావలెను. భోజనం మరియు వసతి కలదు. 8542952324

ఉచిత కంప్యూటర్ శిక్షణ Basics, MS Office, DTP, DCA, PGDCA, TALLY, TYPING స్పోకెన్ ఇంగ్లీష్, ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. 9059845188, 9346594659

గుంటూరు సిటిలోని బజాజ్ ఫైనాన్స్ నందు CDలోన్స్‌లో సేల్స్‌ఆఫీసర్‌గా పనిచేయుటకు స్టాఫ్ కావలెను. జీ:14,000- 25000/- అర్హత: డిగ్రీ. 9703058850, 7337574482, 6300580696

MNC బ్యాంకులలో కాంట్రాక్టుపై పనిచేయు టకు M/F స్టాఫ్ కావలెను. Qly: M.Tech, B.Tech, MCA, MBA, M.Com, B.Com, గ్రాడ్యుయేట్స్. జీతం: 25K to 35K ✆ 93816 39758

సెక్యూరిటీ గార్డ్స్ తెనాలి,బాపట్ల, గుంటూరు, చీరాలలో కావలెను. 12గం॥ డ్యూటీ. 45సం॥ లోపు వయస్సు ఉండాలి. మగవారు మాత్రమే. సంప్ర: 72880 04466, 99898 28386

SHARA సంస్థలో పనిచేయుటకు యువకులు కావలెను. Q: 10th, Inter, Degree, ITI, Diploma (P/F), శిక్షణలో 8500+ఫ్రీ రూం, శిక్షణ తరువాత 22000+బైక్. Cell: 9063107258.

తెనాలి దగ్గర దుగ్గిరాల ప్రముఖ కాఫీ పరిశ్రమలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. క్యాంటీన్ సదుపాయం, వీక్లీ ఆఫ్ కలదు. ✆ 92980 11777, 98489 77496

Samsung Authorised Service Centre in Narasaraopet requires 1) Customer Support Executives -5, Candidate with Degree with / Withour experience., 2) Field Service Engineers - 10, Candidate with ITI/Dilpoma with/without experience Person with bike & valid DL must. 3) Centre Manager - 1, Candidate with Degree / Diploma / BE.. 3-5 years experience in Customer durable industry preferred. Please contact : 85559 78041, 81858 16666

త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను పేషెంట్స్‌ను చూసుకొనుటకువర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024/ 9640400073

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4 లైన్స్)
ప్రతి అదనపు లైను రూ.100- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ సెల్ నెంబర్లలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167541
7075167663

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం పూర్వపు ఆంధ్రాబ్యాంక్ / కార్పొరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అసెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ కు బదలాయించబడినవి, అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం [illegible] ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిక దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా ది. 16-04-2024న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేదీ, రిజర్వు ధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.

1) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ ఎపిసిసి నెట్‌వర్క్ (ప్రొప్రయిటర్ : శ్రీమతి అంజనం వెంకట రత్నం) చిరునామా : ఏ-106, శ్రీ చక్ర రెసిడెన్సీ, సహోదయ కాలనీ, తాడేపల్లి, గుంటూరు - 522501. 2) శ్రీ అంజనం ప్రసన్న, తండ్రి : దుర్గా ప్రసాద్, చిరునామా : ఏ-106, శ్రీ చక్ర రెసిడెన్సీ, సహోదయ కాలనీ, తాడేపల్లి, గుంటూరు - 522501.
బకాయి మొత్తం : ది. 30-11-2021 నాటికి రూ. 28,38,296/- [illegible] మరియు ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : ఆస్తి నెం. 1 : [illegible] (సేల్ డీడ్ నెం. 693/2006, తేది : 10-06-2006) కోఆర్డినేట్స్ : 16.42771, 80.56957.

రిజర్వు ధర : రూ. 48,31,000/- ధరావత్తు : రూ. 4,83,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 49,000/-

2) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ దాదా కాటన్ ట్రేడర్స్, ప్రొ॥ షేక్ దాదావలి, 3-6-7/1, 8/2 అరండల్‌పేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522002. 2) శ్రీ షేక్ దాదావలి, తండ్రి : బాబావలి, డి.నెం. 8-23, అమరావతి గ్రామం, అమరావతి మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522020. 3) శ్రీ రవీంద్ర ప్రభాకర్, తండ్రి : రవీంద్ర భాస్కరరావు, డి.నెం. 7-6-846/38, రాజీవ్ గాంధీ నగర్, 6వ లైన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522002
బకాయి మొత్తం : ది. 31-03-2021 నాటికి రూ. 35,60,798.36/- [illegible] మరియు ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : ఆస్తి నెం. 1 : షేక్ దాదావలి గారి పేరిట గుంటూరు, అమరావతి గ్రామం మరియు మండలం, గోపాల్ నగర్, 1వ లైన్, డి.నెం. 8-23, [illegible] 200 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన నివాస భవనం (జి+1). [illegible] గిఫ్ట్ డీడ్ నెం. 1118/2000, తేది : 26-09-2009, ఎస్ఆర్ఓ, అమరావతి. కోఆర్డినేట్స్ : 16.573972, 80.36000

రిజర్వు ధర : రూ. 53,65,000/- ధరావత్తు : రూ. 5,36,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 54,000/-

3) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీమతి కట్టా మాధవి, భర్త : కట్టా అంజయ్య, డి.నెం. 2-126/ఇ, చల్లావారిపాలెం, నల్లపాడు, గుంటూరు - 522005. 2) శ్రీ కట్టా అంజయ్య, తండ్రి : జోజి, డి.నెం. 2-126/ఇ, చల్లావారిపాలెం, నల్లపాడు, గుంటూరు - 522005.
బకాయి మొత్తం : ది. 01-04-2021 నాటికి రూ. 23,20,855.66/- [illegible]
ఆస్తి వివరములు : [illegible] ఫ్లాట్ నెం. 302. [illegible]

రిజర్వు ధర : రూ. 17,41,000/- ధరావత్తు : రూ. 1,74,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 17,410/-

4) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ సిద్దిఖ్ [illegible], ప్రొ॥ శ్రీ షేక్ సిద్దిఖ్, [illegible] గుంటూరు - 522001. 2) శ్రీ షేక్ సిద్దిఖ్, [illegible] గుంటూరు - 522002. 3) [illegible] 17-12-298/1, [illegible] గుంటూరు - 522002. 4) శ్రీ షేక్ అక్బర్, [illegible] గుంటూరు - 522001
బకాయి మొత్తం : ది. 09-04-2021 నాటికి రూ. 30,27,117.88/- [illegible] + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు.
ఆస్తి వివరములు : [illegible] (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 8378/2014, తేది : 23-03-2014), [illegible]

రిజర్వు ధర : రూ. 31,20,000/- ధరావత్తు : రూ. 3,12,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 31,200/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ : www.unionbankofindia.co.in నందు చూడగలరు. [illegible] Mail ID: arb.vijayawada@unionbankofindia.bank లో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
[illegible] సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని 8(6) రూలు 9(1) క్రింద [illegible]

తేది : 28-03-2024
ప్రదేశం : విజయవాడ
అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ